01ATP29F.qxd:01ATP29F.qxd 30/06/26 11:59 PM Page 1

అరక పట్టి విత్తనం వేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

వ్యవసాయాధికారులు రైతులకు తగిన సలహాలు ఇవ్వాలని సూచించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

ఏరువాక కార్యక్రమంలో విత్తనం విత్తుతున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు జూన్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని వడ్డిపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన ఏరువాక కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు.అన్నదాతలకు ప్రత్యేక పండుగ ఏరువాక పౌర్ణమి. ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టీడీపీ నాయకులతో కలిసి ఆమె పొలాల్లో పర్యటించారు. రైతు పోతన్న పొలంలో అధికారులు, కూటమి నాయకులతో కలిసి "ఏరువాక పౌర్ణమి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత స్వయంగా అరక పట్టి,కంది విత్తనాలు వేశారు. రైతులతో కలిసి సందడిగా విత్తన సాగులో పాల్గొన్నారు. అనంతరం రైతులతో సమావేశమై పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. ఏరువాక పౌర్ణమి అంటే రైతులకు సంబంధించి అతి ముఖ్యమైన పండుగని పేర్కొన్నారు. గతంలో జేష్ఠ శుద్ధ పౌర్ణమి రోజున రైతులంతా తమ పశువులకు పూజలు చేసి, విత్తనం వేయడం ప్రారంభించేవారు. గతంలో తాను ఎన్నో సార్లు ఇలాంటివి చేశానని ఎమ్మెల్యే సునీత గుర్తు చేసుకున్నారు. అయితే నేటి కాలంలో ట్రాక్టర్లతో సాగు రావడంతో అలాంటి సాంప్రదాయాన్ని చాలా మంది మర్చిపోతున్నారన్నారు. ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సాంప్రదాయాన్ని గుర్తు చేసేలా ఏరువాక పౌర్ణమిని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నా ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇస్తుంటారని దాని ద్వారానే నేటి తరం వారికి ఇవి గుర్తు చేసినట్లు అవుతుందన్నారు. రైతులంతా కచ్చితంగా తమ పొలంలో ఏదో ఒక పంట వేయాలన్నారు. వేరుసెనగ, కందితో పాటు నవ ధాన్యాల సాగు కూడా చేయాలని రైతులకు సూచించారు.ఇప్పటికే రైతులకు అవసరమైన విత్తనాన్ని ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తోందన్నారు. తాను కూడా కంది కొనుగోలు చేశానని,వర్షం రాగానే మా పొలంలో కూడా విత్తనం వేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. విత్తనంతో పాటు ఎరువులు కూడా ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇవన్నీ రైతులకు సక్రమంగా అందజేయడంతో పాటు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత అధికారులను ఆదేశించారు. ఈసారి ఎలినినో ప్రభావం కారణంగా వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, రైతులు ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలు సాగు చేయవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ నాయక్, ఎంపీడీవో లక్ష్మీ నరసింహ, రాప్తా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి, పి.యాలేరు సొసైటీ అధ్యక్షులు కృష్ణమోహన్ చౌదరి,జిల్లా వ్యవసాయ అధికారి వెంకట కుమార్, మండల వ్యవసాయ అధికారి విజయ్ జ్యోతి కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు అక్కమ్మ, రాము, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, మండల కన్వీనర్ శ్రీనివాసులు, నియోజవర్గ వాల్మీకి సాధికారక అధ్యక్షుడు కందుల ఓబుళపతి, మండల తెదేపా నాయకులు నరసింహ చౌదరి, అక్కలప్ప, రామదాసు, బాబా , పూల ఓబుల పతి, ఆదెప్ప తదితర మండల అధికారులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 30 జూన్ 2026 పేజీలు : 04

వార్తకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సంచలనాత్మక వార్తా కథనాలు ప్రచురిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

సలీంబాష
డ్వామా పిడి

అలివేలమ్మ
ఎంపిడిఒ, పుట్టూరు

ఎం.తులసీప్రసాద్, ఏపిఒ
బి.అంజన్‌కుమార్, ఈసి
ఏ.అంజనయ్య, టిఏ
పి.శంకర్, టిఏ
రామాంజనేయులు, టిఏ
అంకాలమ్మ, టిఏ
బి.రామాంజులరెడ్డి, బిఎఫ్‌టి
సాల్మన్,బిఎఫ్‌టి, జె.ప్రసాద్,బిఎఫ్‌టి
రవాంతుల్లా, సిఒ
నాగేంద్ర, సిఒ, సునీత, సిఒ

ఫీల్డ్ అసిస్టెంట్లు :

ఆదినారాయణ అరకటివేముల
జ్యోతి, బాలాపురం
భవాని, బాలాపురం
వినోద్‌కుమార్‌రెడ్డి సి.వెంగన్నపల్లి
హరినాథ్, చెర్లోపల్లి
నబీరసూల్, వెల్లుట్ల
శివరామరాజు, కదవకల్లు
వై.నాగమునీంద్ర కందికాపుల
ప్రవీణ్‌కుమార్‌నాయుడు కోమటికుంట్ల

ఎన్.శివయ్య ఏ.కొండాపురం
చంద్రమోహన్ కుమ్మనమల
శివశంకర్‌రెడ్డి, మడ్డిపల్లి
నాగతేజేశ్వరరెడ్డి పుట్టూరు
బి.విశ్వనాథ్ రంగరాజుకుంట
మనోహర్‌రెడ్డి ఎస్.గూడూరు
కుళ్లాయప్ప,సూరేపల్లి
చంద్రిక, తక్కళ్లపల్లి

మరియు ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది, పుట్టూరు మండలం

జెసి నీ కెందుకంత దురహంకారం

- జెసి కుటుంబ ప్రతిష్టను దిగజార్చావు
- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శ

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, జూన్ 29 ప్రభాతవార్త

జెసి ప్రభాకర్‌రెడ్డి ఎందుకంత నీకు దురహంకారమని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించాడు. జిల్లా వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన దిగజారుడు వ్యాఖ్యలపై విస్తృత చర్చ అన్ని వర్గాలలోనూ జరుగుతోం దన్నారు. జెసి ప్రభాకర్‌రెడ్డి నీవేమి మాట్లాడావో నీవే తెలుసుకోవాలని, మీ కుటుంబీకులకు చూపించాలన్నారు. అక్రమంగా ఆస్తులు సంపాదించి అవినీతి డబ్బుతో అహంకారంగా మాట్లాడుతున్నావని, డబ్బు లేకుండా ఒక్కరోజైనా రాజకీయాలు చేయగలవా అని ఘాటుగా విమర్శించారు. అవినీతి డబ్బును జీతాలుగా ఇస్తూ రెండు మూడు వందల మందిని వెంట తిప్పుకుంటున్నావని విమర్శించారు. మీలా మేము ధన రాజకీయాలు చేయలేదని తాము ఎక్కడికెళ్లినా ఐదారు మంది మాత్రమే వెళ్తామన్నారు. నీ బెదిరింపులకు భయపడమని, నేను చూడని కేసులు లేవని స్పష్టం చేశారు. నీవు చేస్తున్న విస్తృత ప్రవర్తన ప్రజలు హర్షించరన్నారు. సభ్యత లేకుండా, సంస్కారం లేకుండా మాజీ ఎంపి తలారి రంగయ్యను, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని, నన్ను, న్యాయవాదులను అసభ్య పదజాలంతో దూషించిన తీరును ప్రజలంతా చీ కొడుతున్నారన్నారు. అదే భాష మేము మాట్లాడితే తల ఎక్కడ పెట్టుకుంటావని ప్రశ్నించారు. నీ వైఖరి, నీ భాష తీరు వల్ల ఎంతో చరిత్ర కలిగిన జెసి కుటుంబం ప్రతిష్టను దిగజార్చుతున్నావమన్నారు. కొడుకు ఎదుగుదలకు అడ్డంకిగా మారావని విమర్శించారు. 60 ఏళ్ల రాజకీయంలో ఏం నేర్చుకున్నావని విమర్శించారు. జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పోలీసులు కేసు నమోదు చేయాలని, చంద్రబాబునాయుడు, నారాలోకేష్‌లు అతనిని కంట్రోల్ చేయాలని సూచించారు. ఇప్పటికైనా కంపు రాజకీయాలు మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి గ్రేటర్ రాయలసీమ అధికార ప్రతినిధి కెవి.రమణ, జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జులై 01న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అనంతపురం జిల్లా పర్యటన

- సెంట్రల్ యూనివర్సిటీ మొదట స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా రాక
- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్ తదితరులు రాక
- ఏర్పాట్లు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్

భారత రాష్ట్రపతి పర్యటన సందర్భంగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్ ,జిల్లా ఎస్పీ జగదీష్ ఇతర అధికారులు

అనంతపురం / బుక్కరాయసముద్రం, జూన్ 29, (ప్రభాతవార్త బ్యూరో)

భారత రాష్ట్రపతి ఆంధ్రప్రదేశ్ ద్రౌపతి ముర్ము కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా జులై ఒకటో తేదీన ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం మండలంలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీకి భారత రాష్ట్రపతి వస్తుండడంతో జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లలో బిజీ బిజీగా ఉంది. రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ డి జగదీష్, తదితర జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. జులై 01వ తేదీన గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అనంతపురం జిల్లా పర్యటనకు కు సంబంధించి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పర్యటన వివరాలను ఇలా తెలియజేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 01వ తేదీన బుధవారం ఉదయం 09:30 గంటలకు కర్నాటకలోని బెంగళూరు విమానాశ్రయం నుంచి బయలుదేరి హెలిక్యాప్టర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లాలోని బుక్కరాయసముద్రం మండలంలోని కేంద్ర విశ్వవిద్యాలయం లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అనంతరం హెలిప్యాడ్ నుంచి బయలుదేరి ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీకి 10.30 గం.లకు రాష్ట్రపతి చేరుకుని, ఉదయం 11:00 గంటల నుంచి 12:00 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. అనంతరం అనంత పురము ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం హెలిప్యాడ్ నుండి 12.10 గం.లకు బయలుదేరి బెంగళూరు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని ఆ తర్వాత విమానంలో న్యూఢిల్లీకి వెళుతారు.

గౌరవ భారత రాష్ట్రపతి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత..

భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి పటిష్ట భద్రతా చర్యలు పరిశీలించారు.ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్రపతి పర్యటించే కేంద్ర విశ్వవిద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్,

మిగతా 4లో....

లేపాక్షిలో ఎల్‌వి ప్రసాద్ విజన్ సెంటర్ ప్రారంభం

- సెంటర్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి
- మొదటి కంటి పరీక్ష చేయించుకున్న ఎమ్మెల్యే పిఏ శ్రీనివాసరావు
- వీరభద్ర అన్న ప్రసాదం సేవాట్రస్ట్ లోగో ఆవిష్కరణ
- ఎల్‌వి ప్రసాద్ విజన్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

ఎల్‌వి ప్రసాద్ విజన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాట్లాడుతున్న ఎల్‌వి ప్రసాద్ ఇనిస్టిట్యూట్ వైస్ చైర్మన్ రాజీవ్‌రెడ్డి

లేపాక్షి, జూన్ 29 ప్రభాతవార్త

ప్రపంచ పర్యాటక క్షేత్రమైన లేపాక్షి వీరభద్ర అన్న ప్రసాదం సేవా ట్రస్ట్ ఆవరణలో ఎల్‌వి ప్రసాద్ 285వ విజన్ సెంటర్ సోమవారం ప్రారంభమైంది. ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వైస్ చైర్మన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏ వీరయ్య, తదితరులు విజన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐ కేర్ సెంటర్ కోఆర్డినేటర్ ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ కార్యక్రమాలను వివరించారు. లేపాక్షిలో 285వ విజన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు ఆయన వివరించారు. అనంతరం నియోజకవర్గ టిడిపి రాజకీయ కోఆర్డినేటర్ శ్రీనివాసరావుకు మొట్టమొదటిగా కంటి పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా వీరభద్ర అన్న ప్రసాదం సేవా ట్రస్ట్ లోగోను వారు ఆవిష్కరించారు. అనంతరం అన్న ప్రసాదం ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వైస్ చైర్మన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి మాట్లాడుతూ 285 విజన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విజన్ సెంటర్‌లో కంటికి సంబంధించిన అన్ని పరీక్షలు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా నిర్వహిస్తామన్నారు. పేదలకు ఉచితంగా శస్త్ర చికిత్సలు కూడా చేయడం జరుగుతుందన్నారు. వైద్య పరీక్షల నిమిత్తం వచ్చేవారికి తమ సంస్థ ఉచితంగా కంటి వ్యాధులకు సంబంధించిన అన్ని పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామన్నారు. సేవాస్ఫూర్తితోనే లేపాక్షిలో విజన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏ వీరయ్య మాట్లాడుతూ ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలతో పాటు పలుచోట్ల విజన్ కేంద్రాలను

మిగతా 3లో....

ఉరవకొండ సమీపంలో

ఘోర రోడ్డు ప్రమాదం..!

- విద్యుత్ విజిలెన్స్ విభాగం జూనియర్ అసిస్టెంట్ దుర్మరణం
- కారు, బొలేరో లగేజీ వాహనం పరస్పరం ఢీకొనడంతో ఘటన
- తీవ్రంగా గాయపడిన విద్యుత్ డీఈఈ, మరో ఇద్దరు ఉద్యోగులు
- ప్రమాదంలో బొలేరో లగేజీ వాహనం డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
- కారులో ఇరుక్కుపోయిన జేఏ మృతదేహం, క్షతగ్రాతులు
- సహాయక చర్యలు చేపట్టి ఆసుపత్రికి తరలించిన పోలీసులు



ఉరవకొండ శివార్లలో గుంతకల్లు రోడ్డులో కారు, బొలేరో లగేజీ వాహనం ఢీకొని జరిగిన ప్రమాద దృశ్యం





గాయపడిన వారిని ఆసుపత్రికు తరలింపులో నిమగ్నమైన ఎస్ఐ పి.జనార్ధననాయుడు, విద్యుత్ ఏఈ గురుమూర్తి సిబ్బంది

ఉరవకొండ, జూన్ 29 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణ శివారు గుంతకల్లు రోడ్డులోని హంద్రీనీవా పిల్లకాలువ సమీపంలో సోమవారం మధ్యాన్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అనంతపురం నగరానికి చెందిన విద్యుత్ విజిలెన్స్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నరేంద్రనాథ్‌రెడ్డి (50) దుర్మరణం పాలయ్యాడు. విద్యుత్‌శాఖ విజిలెన్స్ విభాగం ఉద్యోగులు ప్రయాణిస్తున్న కారు, బొలేరో లగేజీ వాహనం పరస్పరం ఢీకొనడంతో జరిగిన ఈ ప్రమాదంలో విజిలెన్స్ విభాగం డీఈఈ రాధికతోపాటు మరో ఇద్దరు ఉద్యోగులు, బొలేరో లగేజీ వాహనం డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. మృతదేహంతోపాటు గాయపడిన వారిని వాహనాల నుండి అతికష్టం మీద బయటకు తీశారు.

వివరాల్లోకి వెళితే...అనంతపురం విద్యుత్ నగర్‌లోని డీపీఈ సెంటర్‌కు చెందిన విజిలెన్స్ విభాగం డీఈఈ (ఏడీఈ) రాధికతో కూడిన బృందం సోమవారం గుంతకల్లు పట్టణంలో విద్యుత్ చోరీలపై దాడులు నిర్వహించి ఉరవకొండకు షిఫ్ట్ డిజైర్ కారులో ఉరవకొండకు వస్తుండగా పట్టణ శివార్లలో ఉరవకొండ నుండి గుంతకల్లుకు వెళుతున్న బొలేరో లగేజీ వాహనం పరస్పరం వేగంగా ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న విద్యుత్ విజిలెన్స్ విభాగం జూనియర్ అసిస్టెంట్ నరేంద్రనాథ్‌రెడ్డి (50) అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న డీఈఈ రాధికతోపాటు సీనియర్ అసిస్టెంట్ నూర్‌మహమ్మద్, టెక్నికల్ అసిస్టెంట్ శివకుమార్, బొలేరో లగేజీ వాహనం డ్రైవర్ రాజు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడినవారు కారు, బొలేరో లగేజీ వాహనాల్లో ఇరుక్కుపోయి నరకయాతన పడగా ఎస్ఐ జనార్ధననాయుడు తమ సిబ్బందితోపాటు విద్యుత్‌శాఖ ఉద్యోగులు, స్థానికుల సాయంతో వారిని అతికష్టం మీద బయటకు తెచ్చి వివిధ అంబులెన్స్‌ల్లో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ వారికి ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రమాదంలో మృతి చెందిన జూనియర్ అసిస్టెంట్ నరేంద్రకుమార్‌రెడ్డికు భార్య సంగీతశెల్ప, ఇద్దరు కొడుకులు సిద్ధార్థరెడ్డి, మోనీష్‌రెడ్డి ఉన్నారు. ప్రమాద విషయం తెలియగానే విద్యుత్ ఏఈ గురుమూర్తి ఘటనా స్థలానికి చేరుకొని తోటి ఉద్యోగులతో కలిసి సహాయ చర్యలు చేపట్టారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన నరేంద్రనాథ్‌రెడ్డి





తీవ్రంగా గాయపడ్డ రాధిక, శివకుమార్



గాయపడిన బొలేరో డ్రైవర్ రాజు

రైతుల ఆర్థికాభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎద్దులను పూజిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి ఇతర అధికారులు

బుక్కరాయసముద్రం జూన్ 29 ప్రభాతవార్త

రైతుల ఆర్థికాభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రేకులకుంట గ్రామంలోని వ్యవసాయ పరిశోదన స్థానం లో జిల్లా స్థాయి ఏరువాక పౌర్ణమి కార్యక్రమానికి ముఖ్య అథితులుగా హాజరైనారు, వారితోపాటు జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి,ఎంపీపీ సునీత, వ్యవసాయ పరిశోదనస్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ విజయశంకర్, కెవికె ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా,, మల్లేశ్వరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మీనారాయణ మాట్లడుతూ ఎల్‌వినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా అరుతడి పంటలు సాగుచేయాలన్నారు.ఇటీవల రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులను జమచేసినట్లు తెలిపారు.

రైతులకు 90% సబ్సిడితో డ్రిప్,స్ప్రింక్లర్ పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలో తరచూ కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నా నేపత్యంలో ప్రధానమంత్రి ఆధ్వర్యంలో పిఎండిడికెవై పథకం ద్వార దేశంలో ఎంపిక చేసిన 100 .జిల్లాల్లో అనంతపురం జిల్లాకు స్థానం కల్పించడం రైతులకు ఎంతో ప్రయోజనమన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయధికారి సాలురెడ్డి మాట్లడుతూ ముందుగా రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఏరువాక పౌర్ణమి అనేది రైతు జీవితాల్లో వ్యవసాయ పనులకు శ్రీకారంచుట్టే పవిత్రమైన పండుగ అని అన్నారు.వర్షాకాలం ప్రారంభానికి సంకేతంగా ఈ రోజు భూమాత,పశువులను పూజించి వ్యవసాయ పనులను ప్రారంబించడం ఆనవాయితీ అని వివరించారు.రైతులు ప్రకృతిని గౌరవిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగుచేపట్టాలని సూసించారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలో సాదారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు.రైతులు అంతరు పంటలు సాగుచేసుకోవాలని సూసించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ అనురాధ,ఏపీఎంఐపీ పీడి రఘునాథ్‌రెడ్డి,ఏడీఏ వెంకటకుమార్,ఆత్మ డీపీడి విద్యావతి,మండల వ్యవసాయాధికారి శ్యామ్‌సుందర్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కేశన్న,టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,ఓబులపతి,పొడరాళ్ళ రవీంద్రతో పాటు పలువురు శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలంటూ బీఎస్పీ పార్టీ ఆందోళన

వినాయక సర్కిల్లో ధర్నా నిర్వహిస్తున్న బిఎస్పి పార్టీ నాయకులు

రాయదుర్గం జూన్ 29 ప్రభాతవార్త

రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో గత రెండు నెలలకు పైగా నీటి సరఫరా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, సంబంధిత మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం దుర్మార్గమని బీఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు విమర్శించారు. సోమవారం రాయదుర్గం పట్టణంలో బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం, జిల్లా ఈసీ నెంబర్ హరిప్రసాద్, తాడిపత్రి ఇన్చార్జి సుబ్బరాయుడు అనేకమంది పార్టీ నేతలు,కార్యకర్తల సమక్షంలో వినాయక కూడలి వద్ద ధర్నా చేపట్టారు. గతంలో ఎప్పుడూ లేనంతగా నీటి సమస్య రాయదుర్గంలో తలెత్తడం ముమ్మాటికి పాలకుల నిర్లక్ష్యమే అని పేర్కొన్నారు. గొంతెండుతోంది నీటిని అందించండి మహాప్రభో అంటూ సాక్షాత్తు మహిళలు, చిన్నారులు, ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపై కొచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేపట్టడం చేతకాని పాలకులక నిర్లక్ష్యంగా అభివర్ణించారు. ఎమ్మెల్యే నివాసం వద్ద మహిళలు నిరసనలు తెలపడం అంటే సమస్య ఎంత జటిల మైనదో అర్థమవుతుంద న్నారు. కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటు న్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వినాయక కూడలి వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టగా కాసేపు ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ వెంకటరమణ తన పోలీసు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని ధర్నాను విరమించే ప్రయత్నం చేశారు. కమిషనర్ రావాలి అంటూ రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేపట్టడంతో తక్షణమే మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి ధర్నా ప్రాంతానికి చేరుకొని 15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో బీఎస్పీ పార్టీ నేతలు ధర్నాను విరమించారు. అనంతరం బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాయదుర్గంలో నీటి సమస్య ఇంత జటిలంగా మారడం పాలకుల చేతగానితనంగా విమర్శించారు. మాట ఎత్తితే ఎన్నో కోట్లు తీసుకొచ్చి రాయదుర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని గొప్పలు చెబుతున్న ఎమ్మెల్యే కాలువ ప్రజల దాహార్తిని తీర్చడంలో ఘోరంగా విఫలం చెందారన్నారు. మున్సిపల్ కమిషనర్ కు 15 రోజులు గడువు ఇస్తున్నామని 15 రోజుల్లో నీటి సమస్య పరిష్కరించకపోతే మున్సిపాలిటీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. మూడుసార్లు అధికారులతో ఎమ్మెల్యే కాలువ సమీక్ష సమావేశాలు పెట్టిన సమస్య పరిష్కారం కాకపోవడం ఎమ్మెల్యే చేతకానితనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు ఓబులేసు, రాజశేఖర్ రాయదుర్గం నియోజకవర్గం నేతలు కృష్ణ, ఫక్రుద్దీన్,తమ్మేపల్లి రాజు తిప్పేస్వామి,గొల్ల నాగరాజు తదితర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

రజక అకాంక్ష సభను విజయవంతం చేద్దాం

రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి తిమ్మరాజు

రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి తిమ్మరాజు

బెలుగుప్ప జూన్ 29 ప్రభాతవార్త

జూలై 12 వ తేదీన గుత్తిలో జరగబోయే రజక ఆకాంక్ష సభను విజయవంతం చేద్దామని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి తిమ్మరాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా సి తిమ్మరాజు మాట్లాడుతూ రజకుల అభివృద్ధి కోసం రజక సమస్యల పరిష్కారం తదితర సమస్యలు పరిష్కరించేందుకు నిర్వహించే ఆకాంక్ష సభను ప్రతి ఒక్క రజక సోదరి సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రజక నాయకులు అనిమిరెడ్డిపల్లి ఎర్ర స్వామి కోణంపల్లి వెంకటేశులు సురేష్ డీలర్ హనుమంతు వన్నూరు స్వామి దుద్దేకుంట మర్రి స్వామి ఆటో ఎర్ర స్వామి వసంత రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు

అన్నదాతల జీవితాల్లో సిరిసంపదలు.. వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరేహాళ్ జూన్ 29 ప్రభాతవార్త

బండి క్రిష్టప్ప

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఏరువాకు పౌర్ణమి పురస్కరించుకొని అన్నదాతలకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో ఆయన మాట్లాడుతూ ఏరువాకు సందర్భంగా మన అన్నదాతల జీవితాల్లో ఆనందం, సిరిసంపదలు వెల్లివిరవాలని, ఈ ఖరీఫ్లో పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ఆయన రైతు బాంధవులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు చెప్పారు. రైతే రాజు దేశానికి వెన్నెముక, అన్నం పెట్టే అన్నదాత కన్నతల్లి అనంతరం భూమిని తన తల్లిగ భావించి వేకువ జామున నిద్ర లేచినప్పటి నుండి సాయంకాలం వరకు పొలంలో కష్టపడుతూ అందరికీ అన్నం పెట్టే రైతన్నకు ఏరువాకు పౌర్ణమి ఎంతో ప్రతిష్టాత్మకమైన రోజని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భూమి తల్లిని నమ్ముకుని ఆరుగాలం కష్టపడుతూ భూమి తల్లికి తన శ్రమను, కష్టాన్ని చమటోడుస్తూ కష్టాన్ని నమ్ముకుని వ్యవసాయంచెసి రైతే రాజుగా మన్ననలు పొందారని ఆయన కొనియాడారు. కష్టపడి భూమాత మట్టిని పంటలగా మారుస్తూ అందరికీ పట్టెడు అన్నం పెట్టే ప్రతి రైతు కుటుంబం కు ప్రపంచంలో ప్రతి వ్యక్తి ఎంతో రుణపడి ఉన్నామని రైతు రుణం తీర్చుకునేందుకు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తూ ఈ పర్వదినం శుభాలను తెలుపుతూ అన్నదాత కుటుంబాల్లో సిరి సంపదలోలకాలని కోరుకుంటు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు.

పల్స్ పోలియో రెండవ రోజు హౌస్ టు హౌస్ కార్యక్రమం

బ్రహ్మసముద్రం జూన్ 29 ప్రభాతవార్త

పల్స్ పోలియో వేస్తున్న దృశ్యం

సోమవారం రెండవ రోజు పల్స్ పోలియో కార్యక్రమాన్ని బ్రహ్మసముద్రం మండలంలోని పిల్లలపల్లి గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్ పర్యవేక్షించారు. గ్రామంలో కనిపించిన పిల్లల తల్లులని పోలియో చుక్కలు వేయించారా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే 5 సంవత్సరాలు లోపు పిల్లలు ఏ ఒక్కరిని కూడా వదలకుండా పోలియో చుక్కలు వేయాలని చెప్పి మొదటి రోజు పోలియో బూత్ లో వేయించుకోకుండా తప్పించుకున్న ఇద్దరు పిల్లలకు చుక్కలు వేశారు. ఇంటింటికి వెళ్లి అడిగి సర్వే చేస్తున్న సిబ్బందిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పీ సాయి మోనిక , అంగన్వాడీ కార్యకర్తలు ఎర్రమ్మ, ఆశా కార్యకర్తలు తిమ్మక్క అనసూయ మల్లక్క పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి

ఎక్సైజ్ సీఐకి వైఎస్సార్సీపీ నేతల వినతిపత్రం
ఎమ్మెల్యేపై మాజీ ఎంపీ రంగయ్య ఆరోపణలు

బెల్ట్ షాపుల నిర్వహణపై ఎక్సైజ్ సీఐకు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య

కళ్యాణదుర్గం, జూన్ 29 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బెల్ట్ షాపుల పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్లను అరికట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ, వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కళ్యాణదుర్గం ఎక్సైజ్ సీఐకి ఆయన వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ, నియోజకవర్గంలో అధికార పార్టీ అండతో బెల్ట్ షాపులు విస్తృతంగా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మొత్తం 372 బెల్ట్ షాపులు పనిచేస్తున్నాయని, వాటి ద్వారా మద్యం కొనుగోలు చేసే ప్రజల నుంచి అక్రమంగా అదనపు వసూళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ అక్రమ వసూళ్ల ద్వారా వచ్చే డబ్బు ఎమ్మెల్యే అమిలినేనికి చేరుతోందని ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని సమాంతర మద్యం వ్యవస్థను నడుపుతున్నారని ఆయన విమర్శించారు. బెల్ట్ షాపుల ద్వారా జరుగుతున్న అక్రమ వసూళ్లపై ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్ర గవర్నర్కు రాష్ట్రపతికి వినతి పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు దొడగట్ట నారాయణ, ములకనూరు తిమ్మరాయుడు, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతరెడ్డి, ఐదు మండలాల కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్ ఓటర్ సర్వే నిర్వహణలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు

ఓటర్ సర్వే నిర్వహిస్తున్న అధికారులు

కణేకల్ జూన్ 29 ప్రభాతవార్త

కణేకల్ పట్టణంలోని 130వ బూత్లో సోమవారం సర్ ఓటర్ సర్వే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ అల్తాఫ్ ముజ్జు అధికారులు నిర్వహించారు. ఓటరు జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయడంతో పాటు అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ ముజ్జు, అల్తాఫ్ సర్వే ప్రక్రియను పరిశీలించి అధికారులకు సహకరించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని అధికారులు సూచించారు.

రైతులకు సహకారమే సొసైటీల లక్ష్యం

- గౌనివారిపల్లి సొసైటీలో..సహకార వారోత్సవాలు...పాల్గొన్న సొసైటీ అధ్యక్షులు రవిమోహన్

గోరంట్ల, జూన్ 29 ప్రభాతవార్త

వారోత్సవాల్లో పాల్గొన్న చైర్మన్

గోరంట్ల మండలం గౌనివారిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు రవిమోహన్ ఆధ్వర్యంలో గౌనివారిపల్లి సహకార సంఘం భవనంలో సోమవారం సహకార వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఆవరణలో జెండా వందనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు రవిమోహన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సహకార సొసైటీలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రామచంద్ర, రంగప్ప, సీఈఓ శంకర, మాజీ సర్పంచు బాలకృష్ణ, గోవిందప్ప, రవికుమార్, వెంకట్రాముడు, గ్రామస్తులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి జిల్లా కిషన్ మోర్చా ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు

తాడిమర్రి జూన్ 29 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామంలో సోమవారం ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా జేష్ఠ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని అన్నదాతలు జరుపుకునేఏరువాకపౌర్ణమి వేడుకలకు జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సురేంద్ర, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సోమల ప్రకాష్ నాయుడు, ధర్మవరం అసెంబ్లీ కన్వీనర్ గంగులకుంట గోపాల్ రెడ్డి, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కాలక్రమేణా అంతరించిపోతున్న సంస్కృతి సంప్రదాయాలకు తెలుగు జీవం పోయడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అన్నం పెట్టే భూమి తల్లికి మొక్కుతూ నాగలిని, ఎద్దులను దైవంగా భావించి పూజించే పవిత్రమైన ఏరువాక పౌర్ణమిని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో యంత్రాల సహాయంతో వ్యవసాయం చేస్తున్నప్పటికీ మన మూలాలను మరువకుండా కనీసం ఒక్క గీత అయినా ఎద్దులతో దున్నే సంప్రదాయాన్ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట నాయుడు, ఉప్పర శ్రీనివాసులు, ఉప్పర శంకరయ్య, చాకలి శివయ్య, బెందేలఓబులేసు, కప్పల గోపాల్, బాలప్ప, సీనప్ప, ఎస్సీ కుల్లాయప్ప, తోపాటు పెద్ద ఎత్తున జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

సాంప్రదాయంగా ఏరువాక వేడుకలు నిర్వహిస్తున్న బిజెపి నాయకులు, రైతులు

నిందితుడికి పదేళ్ల శిక్ష ఖరారు

సిగరెట్ అలవాటుపై హెచ్చరించినందుకు పెట్రోలు పోసి నిప్పంటించిన యువకుడు
మూడేళ్ల తర్వాత కేసులో కీలక తీర్పు

హిందూపురం టౌన్ జూన్ 29 ప్రభాతవార్త

అమలాపురం మండలం కేశవరం గ్రామానికి చెందిన మహాంతిష్ కు సోమవారం హిందూపురం అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వెంకటేశ్వర్లు 10 ఏళ్ల శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. కేసుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. జులై 112023 తేదీన మహాంతిష్ సిగరెట్ తాగుతుండగా రంగనాథ్ అనే వ్యక్తి మందలించి సిగరెట్ తాగుతున్న విషయాన్ని మీ ఇంట్లో చెబుతానని హెచ్చరించడంతో కోపోద్రిక్తుడైన మహాంతిష్ రంగనాథ పై కక్ష పెంచుకుని అతనిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వెంటనే గమనించిన స్థానికులు మంటలు ఆర్పి చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి, అక్కడినుంచి మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించగా పరిస్థితి విషమించి రంగనాథ్ విక్టోరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై జులై 17 2023 తేదీన కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ వెంకటేశ్వర్లు. ఈ కేసులో 13 మంది సాక్షులను న్యాయమూర్తి విచారించిన అనంతరం తీర్పు వెలువరించారు. 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించారు.

పార్టీ కోసం పనిచేసే వారికే అవకాశం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

హిందూపురం టౌన్ జూన్ 29 ప్రభాతవార్త

పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు లభిస్తాయి అని హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు చిల్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. హిందూపురం పార్లమెంట్ జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం హిందూపురంకు వచ్చిన ఆయన సోమవారం పట్టణంలోని కెవిఆర్ ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన కమిటీల కోసం 28 మంది సభ్యులతో కమిటీ నిర్వహిస్తున్న సమాచార సేకరణ కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు స్వీకరించడం జరిగిందని. వీటిని జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన వారికి కచ్చితంగా తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, జనసేన నాయకుడు నిమ్మకాయల రాము, చిలమత్తూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చిన్నా ప్రవీణ్, ఉప్పర, సగర కార్పొరేషన్ డైరెక్టర్ మణిప్రియ, బలిజ విశ్వనాథ్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం ఏరువాక కార్యక్రమం

కళ్యాణదుర్గం టౌన్ జూన్ 29, ప్రభాత వార్త

వ్యవసాయ పద్ధతులపై అధికారులు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సీటీఐఓ డీపీఎం ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని కళ్యాణదుర్గం మండలం గరుడాపురం గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు కె. నాగరాజు పొలంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో పీఎండీఎస్ విధానంలో ఆరు ప్రధాన పంటలు, 20 రకాల పంటలతో పాటు 5 శాతం జీవ వైవిధ్య బయోడైవర్సిటీ విత్తనాలను ఘన జీవామృతం పొడితో కలిపి విత్తన గుళికల పెలెటైజేషన్ ద్వారా విత్తి ప్రదర్శించారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన రైతులకు విధానం, ఏ గ్రేడ్ ఏటీఎం మోడల్, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బీజా మృతం తయారీ, వినియోగ విధానాలపై క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్గా చేసి చూపించి అవగాహన కల్పించారు.రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అనుసరించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు చైర్పర్సన్ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ రాజశేఖర్, మోరెపల్లి మల్లికార్జున, పాపంపల్లి, మల్లాపురం గ్రామ పెద్దలు, గరుడాపురం గ్రామ రైతులు, వ్యవసాయశాఖ సహాయసంచాలకుడు యల్లప్ప,నాలుగు మండలాల వ్యవసాయఅధికారులు ఎంవో ఎస్ , వీఎచ్ఏలు, వీఏఏలు పశుసంవర్ధక శాఖ, పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ కపాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

- టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం కార్యదర్శి సాయిరాం

చిలమత్తూరు, జూన్ 29 ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలిస్తున్న సాయిరాం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి సాయిరాం పేర్కొన్నారు. సోమవారం ఆయన చిలమత్తూరు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సాయిరాం

ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అర్ధాకలితో ఉండకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తోందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులనే లక్ష్యంతో ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాఠశాలల్లో నాణ్యమైన భోజనం వడ్డించాలని ఆదేశిస్తోందన్నారు. ఇందుకు అనుగుణంగా విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనం వడ్డించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

పదవి బాధ్యతలు. చేపట్టిన యూనియన్ బ్యాంక్ మేనేజర్



బ్యాంకుమేనేజర్ M. చంద్రశేఖర్

బెళుగుప్ప జూన్ 29ప్రభాత వార్త

బెళుగుప్ప మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సోమవారం రోజున నూతన బ్యాంకుమేనేజర్ M. చంద్రశేఖర్ పదవి బాధ్యతలు చేపట్టినరు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల ప్రజలు బ్యాంకు సేవల విషయంలో పనులు చేస్తామని నేను హిందూపురం యూనియన్ బ్యాంక్ నుంచి వచ్చిన తెలపారు.

జూలై 6,7 తేదీల్లో మండలస్థాయి క్రీడా పోటీలు

-ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సి.మారుతీప్రసాద్

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప తదితరులు

ఉరవకొండ, జూన్ 29 ప్రభాతవార్త

జూలై 6,7 తేదీల్లో ఉరవకొండలో మండలస్థాయి క్రీడా పోటీలు జరుగుతాయని ఇందులో 14 సంవత్సరాలలోపు వయసుగల బాలబాలికలు పాల్గొనాలని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప, నియోజకవర్గ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సి.మారుతీ ప్రసాద్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో తొలిసారి ఆర్డీటీ, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలపై పట్టణంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి మండల స్థాయి క్రీడాపోటీలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా 6వ తేదీన ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలు, 7వ తేదీన బాలికలకు అథ్లెటిక్స్ విభాగంలో వివిధ పోటీలు జరుగుతాయన్నారు. మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన పాఠశాలల జట్లు నియోజకవర్గస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని అక్కడ అర్హత సాధించిన జట్లు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు. జిల్లాస్థాయి పోటీలు ఆగస్టు 28, 29 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరగనుండగా అందులో గెలుపొందిన వారికి ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేంద్ర, నాగేంద్ర, కాశీవిశ్వనాథ్, అశ్రఫ్, మంజునాథ్, లక్ష్మి, కళ్యాణి, హాలీమా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆవాస్ ప్లస్ పథకం కింద పక్కా గృహాలు

-ఉరవకొండ, వెలిగొండ గ్రామసభల్లో గృహనిర్మాణశాఖ ఏఈ అశ్వర్థనారాయణ -ఉరవకొండలో 1,335 మంది, వెలిగొండలో 37 మంది అర్హుల గుర్తింపు

ఉరవకొండ సచివాలయంలో జరిగిన గ్రామసభలో అర్హుల జాబితాను చదివి వినిపిస్తున్న గృహనిర్మాణశాఖ ఏఈ అశ్వర్థనారాయణ

ఉరవకొండ, జూన్ 29 ప్రభాతవార్త

అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు మంజూరు అవుతాయని గృహ నిర్మాణశాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అశ్వర్థనారాయణ అన్నారు. పీఎంఏవై -జీ/ఆవాస్ ప్లస్ 2024-25 సర్వేలో అర్హులైన గృహరహిత కుటుంబాల ఎంపిక కోసం సోమవారం పట్టణంలోని సచివాలయం-1తోపాటు మండల పరిధిలోని వెలిగొండలో గ్రామసభలు నిర్వహించగా పట్టణంలో జరిగిన గ్రామసభలో డిప్యూటీ ఎంపీడీవో షేక్ మహమ్మద్ రఫీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఈ అశ్వర్థనారాయణ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్లో నిర్వహించిన పీఎంఏవై-జీ/ఆవాస్ ప్లస్ 2024-25 సర్వేలో ఇళ్లులేని, కచ్చా గృహాలలో నివశిస్తున్న ఉరవకొండ పట్టణంలో 1,474 మందిని గుర్తించగా అందులో 1,335 మంది అర్హులుగా ఖరారు చేయడం జరిగిందని, వెలిగొండ గ్రామంలో 42 మందిని గుర్తించగా 37 అర్హులుగా ఖరారు చేయడం జరిగిందని జాబితాను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నవీన్ జయప్రకాష్, మనీషా, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జులైన రూ.100 కోట్లతో తిమ్మాపురం వద్ద అమృత్ పథకంకు భూమి పూజ

ఇస్లాపురంలో రూ.55 లక్షలతో సిసి రోడ్డుకు భూమి పూజ
భూమి పూజలో ముఖ్య అతిథులుగా మంత్రులు కవితమ్మ, అనగాని సత్యప్రసాద్

భూమి పూజ జరిగే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్, టిడిపి నాయకులు

పెనుకొండ జూన్ 29 ప్రభాతవార్త

జులై 1వ తేదీ బుధవారం పెనుకొండ నగర పంచాయతీ తిమ్మాపురం వద్ద రూ.100 కోట్ల నిధులతో పెనుకొండ పట్టణానికి తాగునీటి ప్రాజెక్టు వాటర్ ప్లాంట్ కి భూమి పూజ, ఇస్లాపురం గ్రామంలో రూ.55 లక్షల నిధులతో సీసీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమాలకు మంత్రి సవితమ్మ, రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి అనిగాని సత్యప్రసాద్ లు హాజరై భూమి పూజ చేస్తారని ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్స్ శ్రీరాములు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సమగ్ర తాగునీటి ప్రాజెక్టు పనులకు జూలై 1వ తేదీ ఉదయం 9.00 గంటలకు తిమ్మాపురం వద్ద భూమి పూజ జరుగుతుందని,ఈ ప్రాజెక్టులో ఆధునిక వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు, పెనుకొండ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో 8 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు నిర్మించి, వాటి ద్వారా పైపులైన్ నెట్వర్క్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికీ ఉచిత త్రాగునీటి కొళాయిలు అందించేలా పనులు చేపట్టనున్నారు. ఉదయం 10.00 గంటలకు ఇస్లాపురం గ్రామంలో రూ.55 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ,అనంతరం ఇస్లాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమం లో కూడా మంత్రులు పాల్గొనున్నారు అని తెలిపారు.ఈ రెండు కార్యక్రమాలకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అనిగాని సత్యకుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు పట్టణ తెదేపా కన్వీనర్ శ్రీరాములు తెలిపారు. భూమి పూజ జరిగే ప్రదేశాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్,టిడిపి నాయకులు కేశవయ్య, మాధవనాయుడు, పట్టణ కన్వీనర్ శ్రీరాములు, కౌన్సిలర్లు సప్తగిరి,గీత హనుమంతు మంత్రి వ్యక్తిగత సహాయకులు శ్రీనివాసులు తదితర నాయకులు పరిశీలించి , ఏర్పాట్లను సమీక్షించారు.

ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జూన్ 29 ప్రభాతవార్త

జిల్లా యందలి అన్ని యాజమాన్యములకు చెందిన (ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుండి 2026 సంవత్సరమునకు జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డునకు ఎంపిక చేయుటకు దరఖాస్తులు కోరు తున్నట్లు డిఇఓ కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. ఉపాధ్యాయులు కనీసం 10 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసి ఉండవ లెను. దరఖాస్తు చేయుటకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పొందుపరచిన మార్గదర్శకాలు డివో బ్లాక్ స్పాట్ నందు ఉంచబడినది. దరఖాస్తు కొరకు సంబంధిత వెబ్సైట్ దరఖాస్తులు మాత్రమే స్వీకరించబడతాయి, మాన్యువల్ దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలో స్వీకరించబడవు అన్న అంశాన్ని అందరూ గుర్తించగలరు. అలాగే అభ్యర్థులందరూ తమ దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేసిన తరువాత తమ యొక్క ధృవీకరణ అధికారి ద్వారా వాటిని ధృవీకరింప చేసి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయమునకు 09.07.2026 తేది లోపల సమర్పించాలని అందులో పేర్కొన్నారు.

యస్వీ డిగ్రీ కళాశాలలో జాతీయ గణాంకాల దినోత్సవం

జాతీయ గణాంకాల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 29 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధరరెడ్డి అధ్యక్షతన స్టాటిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో భారతదేశంలో ఆధునిక గణాంక వ్యవస్థల పితామహుడు ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహాల నోబిస్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం జాతీయ గణాంకాల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్ మాట్లాడుతూ..దేశ నిర్మాణ రూపకల్ప నలో గణాంకాల ప్రాముఖ్యత ముఖ్య పాత్ర వహిస్తుందని ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పర్యావరణం, ఆర్థిక ప్రణాళికలలో గణాంకాలు ప్రధాన అనువర్తన రంగాలను కనుగొనుటకు ఖచ్చితమైన డేటాను అందించడం ద్వారా వారు విధాన రూపకర్తలకు నిర్ణయం తీసుకోవడంలో, పర్యవేక్షణ, మూల్యాంకనంలో మరియు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థ వంతంగా అమలు చేయడంలో సహాయ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మానికి, గణాంక విభాగ అధ్యాపకులు ఎం.శివశంకర్, గణిత అధ్యాపకులు సి.రవికుమార్ ఇతర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మొహారం సందర్భంగ చెన్నంపల్లి లో ఇరువర్గాలు ఘర్షణ

గాయపడిన వైసీపీ నాయకులు,

కట్టెలతో దాడికి దిగుతున్న యువకులు

బుక్కరాయసముద్రం, జూన్ 29 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నంపల్లి గ్రామంలో మొహరం పీర్ల పండుగ సందర్భంగా పీర్లు జలది వేళ్లే సమయంలో చిన్నపాటి తోపులాటలోను సాగుచేసుకొని వైఎస్సార్సీపీ, టీడీపీ వర్గాలు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో ఇరువర్గాలు రాళ్ళ, కట్టెలతో దాడిచేసుకున్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు ఈ దాడిలో ఇరువర్గాలకు గాయాలు తగలడంతో వారిని అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్నారు. వైసీపీ కార్యకర్తల పై టీడీపీ కార్యకర్తలు దాడిచేయడంతో లావనూరు భాస్కర్‌రెడ్డి,లావనూరు నాగవర్ధన్‌రెడ్డి,తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఇరువర్గాల పై కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

ఈడిగ జయకృష్ణ కుటుంబానికి అండగా నిలిచిన ఈడిగ సంఘం నాయకులు

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, జూన్ 29 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామము లో నివసించే ఈడిగి జయకృష్ణ గత కొన్ని నెలలుగా రెండు కిడ్నీలు చెడిపోయి అనారోగ్యము తో బాధపడుతూ ఇంటిలోనే ఉండడం జరుగుతుంది,ఆయన అనారోగ్య పరిస్థితి ని ఈడిగ సంఘం నాయకులు తెలుసుకుని సోమవారం ఆయన ఇంటికి వెళ్లి జయకృష్ణ ను పరామర్శించి భయపడకు నీకు మేము ఉన్నాము అని ధైర్యం చెప్పి.వారి కుటుంబానికి కొండంత అండగా నిలబడి రెండు కిడ్నీలు పని చేయక తీవ్ర అనారోగ్యం తో ఉన్న జయ కృష్ణాను పరామర్శించి ఆయన కుటుంబానికి రూ. 10 వేలు నిత్యవసర సరుకులు అదేవిధంగా రూ. 85 వేలు నగదు ను ఆర్థిక సహాయం గా అందజేసి జయకృష్ణకు ధైర్యం చెప్పిన ఈడిగ సంఘం నాయకులు.

.డిజిటల్ లైబ్రేరిని పాఠకులకు అందుబాటులోకి తీసుకురండి

- బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి

శింగనమల, జూన్ 29 ప్రభాతవార్త

డిజిటల్ లైబ్రేరిని పరిశీలిస్తున్న బిజెపి నేతలు

మండల కేంద్రంలో గత మూడు సంవత్సరాలక్రితం నిర్మించిన డిజిటల్ లైబ్రేరిని పాఠకులకు అందుబాటులోకి తీసుకురావాలని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చ మీడియా అధ్యక్షు లు ప్రసాద్, బిజెపి మండలకన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన డిజిటల్ లైబ్రేరీ కార్యాలయాన్ని పరిశీలించి, నిర్మించి మూడు సంవత్సరాలు అవుతున్నా ప్రారంభానికి నోచుకోకపోవడంతో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారాయని అన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ఈ డిజిటల్ లైబ్రేరిని అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ లైబ్రేరీ అందుబాటులోకి వస్తే మండల కేంద్రంలో ఉన్న నాలుగు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల ఎస్సీ హాస్టల్ విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న యువతకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వారు తెలిపారు.

జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణానికి శ్రీకారం

ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు - టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్. - నేటి నుండి శాసనసభ నియోజకవర్గాల వారీగా పర్యటన

అనంతపురం వైద్యం జూన్ 29 ప్రభాతవార్త

జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణం చేయాలన్న పవన్ కళ్యాణ్ సంకల్పం కార్యాచరణ రూపం దాల్చుతోంది. అందులో భాగంగా ఏర్పాటు అయిన సంస్థ గత నిర్మాణ అభిప్రాయ సేకరణ కమిటీ సమావేశం సోమవారం స్థానిక అలెగ్జాండర్ హోటల్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిటీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు వేములపాటి అజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ సభ్యత్వం నుండి పార్టీ కోసం పనిచేయాలనుకున్న ఔత్సాహికులైన ప్రతి ఒక్కరూ తమ దరఖాస్తులు సమర్పించవచ్చునన్నారు. అనంతపురం పార్లమెంట్ పరిధిలో తనతోపాటు మరో 27 మంది కమిటీ సభ్యులుగా ఉంటారని, వారందరూ కూడా ఈ ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషిస్తారు అన్నారు. అయితే ఔత్సాహిక జనసైనికులు ఇచ్చే దరఖాస్తులను కేంద్ర కార్యాలయానికి సమర్పించడమే ఈ కమిటీ ప్రధాన ఉద్దేశం అని, మిగిలిన కార్యాచరణ ప్రక్రియ అధిష్టానం అధినేత పవన్ కళ్యాణ్ చూసుకు ంటారు అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 30వ తేదీన అనంతపురం శ్రీ 7 కన్వెన్షన్ హాల్లో అనంతపురం, సింగనమల నియోజక వర్గం సంబ ంధించి దరఖాస్తులను స్వీకరిస్తామని, జులై 1వ తేదీన రాయదుర్గంలో రాయదుర్గం కళ్యాణదుర్గం నియోజకవర్గం సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. రెండవ తేదీన గుంతకల్లులో గుంతకల్ ఉరవకొండ నియోజకవర్గాలకు సమావేశం నిర్వహిస్తామని, మూడవ తేదీన అనంతపురంలో ఏదైనా కారణాల చేత పై తేదీలలో హాజరు కాలేని వారి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. నాలుగవ తేదీన తాడిపత్రిలో తాడిపత్రి నియోజకవర్గ జనసైనికులతో దరఖాస్తులు స్వీకరించి, ఈ ప్రక్రి యను పూర్తి చేస్తామన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలన్నా సంకల్పబలం ఉన్న జనసైనికులు, వీర మహి ళలు జిల్లా నియోజకవర్గ మండల గ్రామస్థాయి కమిటీలతో పాటు అనుబంధ కమిటీల కొరకు కూడా తమ దరఖాస్తులను సమర్పించవచ్చు నన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, అధినేత పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా మెంబర్షిప్ టు లీడర్షిప్ ను జయప్రదం చేయాలని అనం తపురం పార్లమెంట్ పరిశీలకు అజయ్ కుమార్ పిలుప ునిచ్చారు. కార్యక్ర మంలో 7 మాన్ కమిటీ మెంబర్స్ భవాని రవికు మార్, జయరాం రెడ్డి, రామకృష్ణ, బి.చంద్రకళ, సాయి శరణ్య, ఎస్.కె దూద్ వలి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన అనంతపురం పార్లమెంట్ పరిశీలకు అజయ్ కుమార్

కూటమి పాలనలో గిరిజనులకు రక్షణ కరువు

- వైసిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్ విమర్శ

అనంతపురం సిటీ, జూన్ 29 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు రక్షణ కరువైందని వైసిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్ విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా కావలి మం డల పరిధిలోని కచేరి మిట్ట ప్రాంతానికి చెందిన గిరిజన మహిళను అధికార పార్టీకి చెందిన మైనార్టీ నాయకులు వివస్త్రను చేసి భౌతికంగా గాయపర్చడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. రాష్ట్రంలో హోమం త్రిగా మహిళ ఉందని, అదే వర్గానికి చెందిన మహిళలపై దాడులు, ఆకృత్యాలు పెరుగుతున్నా మానవీయ కోణంలో కూడా స్పందించక పోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. గిరిజన మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలపై వైసిపి బాధితులపక్షాన పోరాడుతోందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా కూటమి నేతలు గిరిజనులపై దాడులు ఆపాలని లేదంటే రానున్న రోజుల్లో బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఎస్టీ సెల్ నగరాధ్యక్షులు గుజ్జల శివయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ గృహాలు మంజూరు

- ఎంపిడిఓ భాస్కర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జూన్ 29 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్మిస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పక్కా గృహాలను మంజూరు చేస్తున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. సోమవారం మండలపరిధిలోని పెరవలి, శింగనమల గ్రామాలలోని స్వర్ణ ప్రభుత్వ కార్యాలయంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరవలిలో 70, శింగనమలలో 101 ప్రభుత్వ గృహాలు మం జూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, నాయీబ్రాహ్మణ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, మాజీ వైస్ ఎంపిపి వెంకటేష్, పుచ్చకాయల రాము, డిప్యూటీఎంపిడిఓ అక్బర్, హౌసింగ్ ఏఈ శశికళ, వర్క్ఇన్స్‌పెక్టర్ రమేష్, పంచాయితీ కార్యదరి ్శ తిప్పేస్వామి, డిజిటల్ అసిస్టెంట్ సురేష్, సుధాకర్, జయచంద్ర, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాజేశ్వరి, మహిళా పోలీస్ సుమలత, గ్రామ సర్వేయర్ శోభ రాణి, పెరవలి మాజీ సర్పంచు రాజు, సాధిక్ వలి, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

హలోమాదిగ చలో కళ్యాణదుర్గం "మాదిగల ఆత్మగౌరవ ర్యాలీకు" తరలిరండి

- జిల్లాలోని మాదిగలకు ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ పిలుపు

పోస్టర్లను విడుదల చేస్తున్న ఏపి ఎమ్మార్పిఎస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 19 మంది దళితులు, దళిత నాయకులను హత్యలు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత హోం మినిస్టర్ ఏ ఒక్కరి కుటుంబాన్ని పరామర్శించడానికి కానీ, వారిని ఓదార్చడానికి వెళ్లకపోవడం చాలా సిగ్గుచేటు దీనిని ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లాలోని మాదిగలకు ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ పిలుపు నిచ్చారు. ఇలాంటి హత్యలను చేసిన హంతకులకు శిక్షలు పడాలన్న, బాధితులకు న్యాయం జరగాలన్న, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, అలాగే దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలను చేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మాదిగల ఆత్మగౌరవ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం పట్టణంలో జులై ఆరో తేదీన ఉదయం 10 గంటలకు బళ్లారి మిట్ట మీద బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం నుండి టీ సర్కిల్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు "మాదిగల ఆత్మగౌరవ ర్యాలీ" కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు, రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరవుతున్నారు. కావున జిల్లాలోని మాదిగలు, మాదిగ మేధావులు, మహిళలు, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ.ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగ రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు బండారు కుళ్లాయప్ప, జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దెల చెరువు సాకేచంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు గూబనపల్లి నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మీనుగ ఓబులేసు, జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణ, జిల్లా కన్వీనర్ దొనస్వామి, రామకృష్ణ సీనియర్ నాయకులు..కళ్యాణ్ దుర్గం తాలూకా అధ్యక్షుడు డాబా రమేష్, గౌరవ అధ్యక్షులు రవీంద్రప్ప. అధికారి ప్రతినిధి కే హనుమంతరాయుడు. కోశాధికారి దుర్గాప్ప. మండల అధ్యక్షులు సాకే హరి, జిల్లా సోషల్ మీడియా మారుతి, జిల్లా యూత్ వన్నూరు స్వామి, దాసం పల్లి రవి, సెట్టూరు మండలం అధ్యక్షులు సురేష్, రామాంజనేయులు బాబు తదితరులు పాల్గొన్నారు.

జన నేతలు నోరు అదుపులో పెట్టుకుని విమర్శించాలి

- శైలజా నాథ్‌ను విమర్శించే స్థాయి మీకు లేదు - వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి

అనంతపురం సిటీ, జూన్ 29 ప్రభాతవార్త

జనసేన నేతలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌ను విమర్శించే స్థాయి మీకు లేదని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో బుక్కరాయ సముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్‌తో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ మం త్రి సాకే శైలజానాథ్‌పై అహుడా చైర్మన్ టిసి వరుణ్, జనసేన నాయ కులు నాగేంద్రలు చేసిన విమర్శలను ఖండించారు. పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే జనసేన నేతలు పెద్దలు అన్న గౌరవం కూడా లేకుండా శైలజానాథ్‌పై దారుణంగా మాట్లాడారని, ఇదే నా మీ సంస్కారం అని ఆయన విమర్శించారు. జనసేన పుట్టిందే ప్రశ్నించడానికే అని చెప్పారని, అదే మేము ప్రశ్నిస్తే ఓర్వలేక విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. పొత్తు లేకుండా పోటీ చేయలేని జనసేన నేతలు మమ్మల్ని నామినేషన్ వేయకుండా మాట్లాడటం హాస్యా స్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా మాట్లాడే తప్పుడు సరైన భాష వాడాలని లేదంటే ఉపేక్షించబోమని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి నేతలు బైపరెడ్డి, బోనాల హరికృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ క్షేత్రంలో కోటి కుంకుమార్చన

అనంతపురం కల్చరల్, జూన్ 29 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ పరిధిలోని తపోవనం నందు గల శ్రీ లక్ష్మి హైగ్రీవ, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, శ్రీ గోదా రంగనాథ ఆలయంలో మహిళలు కోటి కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ విజయేశ్వరి దేవి, ఆశీర్వాదములతో శ్రీ క్షేత్రం ఆధ్వర్యంలో మాత శ్రీ భక్తులు మహిళలు శ్రీ లలితా పరమేశ్వరి దేవి కోటి కుంకుమార్చన కార్యక్రమాలో భాగంగా శ్రీ క్షేత్రంలో లక్ష యాభైవేలు అర్చనలకు చేశారని నిర్వాహకులు తెలిపారు. ఉదయం ఆలయంలో కొలువైన మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు అలం కరణ చేశారు. కార్యక్రమానికి మాజీ దేవాదాయ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్ శ్రీవిజయశ్రీ మాత పాదుకలను శిరస్సున ఉంచుకొని ఆలయ మంది రంలో ఉంచి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఆలయ అర్చకుడు రాఘవేంద్ర చార్యులు పాలకులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు పూజలో పాల్గొన్న మహిళలు అందరూ ఎరుపు వస్త్రాలను ధరించి అమ్మవారి చిత్రపటాన్ని ఉంచుకొని శ్రీ లలిత పరమేశ్వరి దేవి స్తోత్రాలను పఠిస్తూ కుంకుమార్చనను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వచ్చిన భక్తాదులకు గాజులు కుంకుమ పసుపు వితరణ చేసి పూజలు పాల్గొనే లాగా ఏర్పాటు చేశారు. మహా మంగళ హారతి అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో విజయశ్రీ మాత కార్య నిర్వాహకురాలు శ్యామల సుజాత శైలజ చేతన సువర్ణ లక్ష్మిపార్వతితో పాటు దాదాపు వందల సంఖ్యలో మహిళలు పూజలో పాల్గొన్నారు.

వాహన దారులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలి - శింగనమల ఎస్ఐ కె.ప్రసాద్



గ్రామాలను తనిఖీ చేస్తున్న తనిఖీ చేస్తున్న ఎస్ఐ కె.ప్రసాద్

శింగనమల, జూన్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని రెండు, త్రి, నాలుగు చక్రాల వాహన దారులు అందరూ ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలను కచ్చితంగా పాటిం చాలని, లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మైనర్లు వాహ నాలు నడపడం చట్ట రీత్యా నపడం నేరమని, మైనర్లకు వాహనాలు ఇస్తే వారి కుటుంబ సభ్యులు కూడా శిక్షార్హులు అన్నారు. ఆయన సోమవారం మండల పరిధిలోని శివపురం పెద్దమ్మ ఆలయం వద్ద వాహన తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎస్ఐ చితంబరప్ప, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచీ మినహాయించడంపై డిఈఓకు వినతిపత్రం

అనంతపురం న్యూటౌన్, జూన్ 29 ప్రభాతవార్త



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచీ మినహాయించడం, మోడల్ స్కూల్ విధానం కొత్తగా అమలుచేసీ సంవత్సరం కూడా తిరక్కుండానే రేషనలైజేషన్ అమలు చేయడాన్ని వ్యతిరేకించడం, టీచర్ల కేటాయింపు గత సంవత్సరపు మార్గదర్శకాలనే పాటించి 120 పైబడి పాఠశాలలో నమోదు ఉన్నప్పుడు పిఎస్‌హెచ్‌ఎం+5జిఎస్‌టిసిలను కేటాయించాలని కోరుతూ పిఎస్‌హెచ్‌ఎంఎ ఏపి జిల్లా అధ్యక్షులు గోసల నారాయణస్వామి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సం ఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గోవింద రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మద్రిస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివయ్య, వెంకటశులు, జనార్ధన్ రెడ్డి, మురళీ ప్రసాద్, మిద్దె మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో ఎల్‌వి ప్రసాద్ విజన్ సెంటర్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాల్లో అన్ని వర్గాల ప్రజలకు ఉచితంగా కంటికి సంబంధించిన అన్ని పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మాజీ మంత్రి రఘు వీరారెడ్డి మాట్లాడుతూ వీరభద్ర అన్న ప్రసాదం ట్రస్ట్ సభ్యులు రాంప్రసాద్, ఆంజనరెడ్డి, వెచ్చం రవీంద్రనాథ్ తదితరులు నీలకంఠాపురంలో ఏర్పాటు చేసిన ఎల్‌వి ప్రసాద్ ఐ కేర్ సెంటర్‌ను సందర్శించి, లేపాక్షిలో కూడా విజన్ సెంటర్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ విషయాన్ని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వైస్ చైర్మన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, కమిటీ సభ్యుల దృష్టికి తీసుకు వెళ్లానన్నారు. వారు లేపాక్షిని సందర్శించి ఐ కేర్ సెంటర్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఐ కేర్ సెంటర్ ఏర్పాటుకు డాక్టర్ రాజీవ్‌రెడ్డి కృషి ఎనలేనిదన్నారు. లేపాక్షిలో ఏర్పాటు చేసిన విజన్ సెంటర్‌లో ప్రతి ఒక్కరూ ఉచితంగా పరీక్షలను చేయించుకోవచ్చన్నారు. శస్త్ర చికిత్సలకు అవసరమైన వారిని ఎంపిక చేసి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. నామమాత్ర రుసు ముతో కంటి అద్దాలను కూడా విజన్ సెంటర్‌లో కొనుగోలు చేయవచ్చన్నారు. లేపాక్షిలో ఐ బ్యాంకును ఏర్పాటు చేయాలని కోరగా అందుకు స్పందించిన వైస్ చైర్మన్ రాజీవ్‌రెడ్డి మాట్లాడుతూ ఐ బ్యాంక్ ఏర్పాటు ఖర్చుతో కూడుకున్నదన్నారు. కంటి దాతలు ముందుకు వస్తే తమ సిబ్బంది సేకరించి సమీపంలోని ఐ బ్యాంకుల్లో భద్రపరచి అవసరమైన వారికి ఉచితంగా అందజేయడం జరుగుతుందని సమాధానం ఇచ్చారు. దాతలు విజన్ సెంటర్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసిసి సభ్యులు కేటి శ్రీధర్, ఎమ్మెల్యే పిఏ బాలాజీ, లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ అభిలాష్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, టిడిపి సీనియర్ నాయకులు రంగారెడ్డి, నాగరాజు, బేవినహళ్లి ఆనంద్, వైకాపా కన్వీనర్ నిసార్ అహ్మద్, సీనియర్ నాయకులు చోళసముద్రం నారాయణస్వామి, హిందూపురం నాగరాజులతో పాటు అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు



వీరభద్ర అన్నప్రసాదం సేవా ట్రస్ట్ లోగో ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

వంద శాతం పల్స్‌పోలియో పూర్తి చేయాలి

- జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు

పల్స్‌పోలియో కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు

శింగనమల, జూన్ 29 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా వంద శాతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని నియోజకవర్గ ప్రోగ్రామ్ అధికారి, జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు పేర్కొన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఇంటింటికి ప్రతి పిల్లవాడికి పోలియో వేశారా లేదా అని చెక్‌చేసి వేయించారు. అనంతరం మండల పరిధిలోని సోదనపల్లి, ఈస్ట్ నర్సాపురం, సలకం చెరువు గ్రామాలలోతనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ ఒక్క పిల్లవాడిని తప్పించకూడదని, ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలు అందించడమే లక్ష్యంగా ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలకు, ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సూపర్‌వైజర్లు నూర్ బాషా, శ్రీధర్‌మూర్తి, తరిమెల పిహెచ్‌సి పబ్లిక్ హెల్త్ నర్సు గ్రేస్ లలిత తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రికి మరో 100 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్

- భూమి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూన్ 29 ప్రభాతవార్త

భూమిపూజలో పాల్గొన్న జె.సి ప్రభాకర్‌రెడ్డి



సోలార్ ప్రాజెక్ట్ కంపెనీ ఎండి రఘు వేమూరిని సత్కరిస్తున్న దృశ్యం

తాడిపత్రి మండలం తలారిచెరువు గ్రామ సమీపంలో ఐఆర్‌టి ఇన్ఫోటెక్ కంపెనీ ఆధ్వర్యంలో 100 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్రాజెక్ట్ నిర్మించనుంది. సోమవారం మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోలార్ ప్రాజెక్ట్ కంపెనీ ఎండి రఘు వేమూరి భూమిపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. 6 నెలల్లో ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశామని, ప్రాజెక్ట్ పూర్తి అయిన వెంటనే విద్యుత్ ఉత్పత్తి జరగనుందని ప్రాజెక్టు ఎండి రఘు వేమూరి తెలిపారు. అనంతరం సోలార్ ప్రాజెక్ట్ కంపెనీ ఎండి రఘు వేమూరిని జె.సి ప్రభాకర్‌రెడ్డి శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డితో పాటు ఏపి జెన్కో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, YASMEEN (Old NAME) W/o NAGARAJ MOHAMMED RAFIQ HUSSAIN R/o 28-4-698-5, COMFORT PARADISE, Flat 202, JNTU Road, Old SBI Colony, Anantapur, Ananthapuramu(D)-515002, AP. I have changed my New Surname as **BELLARY YASMEEN,** here after my NewSurname & Name is known as **BELLARY YASMEEN** W/o NAGARAJ MOHAMMED RAFIQ HUSSAIN.

కాజ్ వే నిర్మాణాన్ని వేగవంతం చేయండి.. ఎమ్మెల్యే పరిటాల సునీత

- పండమేరు వంకపై కాజ్ వే నిర్మాణ పనులు పరిశీలన - వర్షం రాకతో పనుల ఆలస్యం.. స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే - కాజ్ వే కోసం అవసరమైన మరిన్ని నిధులు తీసుకొస్తామన్న సునీత

లోలెవెల్ కాజ్ వే నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంఎల్ఏ పరిటాల సునీత

రాప్తాడు, జూన్ 29 ప్రభాతవార్త

రాప్తాడు నుంచి జేఎన్టీయూ మీదుగా అనంతపురం నగరానికి వచ్చే మార్గంలో లోలెవెల్ కాజ్ వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాప్తాడు నియోజకవర్గ కేంద్రం నుంచి చిన్మయనగర్, జేఎన్టీయూ మీదుగా అనంత పురం నగరానికి వెళ్లే మార్గంలో 4కోట్ల అంచనాలతో పండమేరు వాగుపై ఈ కాజ్ వే నిర్మాణాన్ని చేపట్టారు. ఏప్రిల్ 7న ఎమ్మెల్యే సునీత ఈ పనుల ను ప్రారంభించగా ఇటీవల కురిసిన వర్షాలతో కొంత ఆలస్యంగా పనులు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సునీత సోమవారం రోజు స్వయంగా ఈ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయా లని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పండమేరు వాగుపై సరైన దారి లేక రాప్తాడు మండల ప్రజలతో పాటు హిందూపురం, పెనుకొండ ప్రాంతాల నుంచి జేఎన్టీ యూకు వచ్చే విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడేవా రని ఈ సందర్భంగా సునీత అన్నారు. అందుకే రూ.4కోట్ల వ్యయంతో ఈ పనులు ప్రారంభిం చామన్నారు. ప్రస్తుతం జిల్లా మినరల్ ఫండ్స్ నుంచి రూ.2కోట్లు మంజూర య్యాయన్నారు. మరో 2కోట్ల నిధులు రావాల్సి ఉందని.. త్వరలోనే అవి మంజూరు చేయి స్తామన్నారు. ప్రజా సౌకర్యార్థం వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి మెరుగైన రహదారి సౌకర్యాన్ని కల్పిస్తామని ఆమె తెలిపారు.

పూలకుంటలో ఏరువాకకు ఎమ్మెల్యే కాలవ శ్రీకారం

ఏరువాకను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ

రైతులతో కలిసి పొలం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలవ

గుమ్మఘట్ట జూన్ 29 ప్రభాతవార్త

ఈ ఏడాది ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు ఆశించిన విధంగా అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. గుమ్మగట్ట మండలం పూలకుంట గ్రామంలో సోమవారం రైతులతో కలిసి ఆయన ఏరువాక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మన సంస్కృతిలో ఏరువాక పౌర్ణమికి ప్రత్యే కమైన స్థానం ఉందన్నారు. రైతు కొత్త సాగుకు శ్రీకారం చుట్టే ఈ పవిత్ర దినోత్సవం సందర్భంగా రైతు కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశానికి వెన్నెముకైన రైతు సంతోషంగా ఉం టేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుం దనే సంకల్పంతో ప్రభుత్వం రైతు సంక్షే మానికి అనేక కార్యక్ర మాలు అమలు చేస్తోందన్నారు. విత్తు నుండి విక్రయం వరకు రైతుకు అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా ఉంటూ, చేయూత అందిస్తుం దన్నారు. సాగుకు అవసమైన సదుపాయాలు, వ్యవసాయానికి అనుకూలమైన చర్యలతో పాటు అన్న దాత సుఖీభవ వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక చేయూత అంది చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ భారం తగ్గించి రైతు ఆదాయం పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రైతు ఇంట ఆనందం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడాలని కోరుకుంటున్నానన్నారు. వ్యవసాయం లాభసాటి వృత్తిగా మారేలా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుం దన్నా రు. రైతు కష్టానికి తగిన ఫలితం దక్కి, గ్రామాల్లో సిరిసం పదలు వెల్లి విరియాలని, ఈ ఏరువాక పౌర్ణమి సందర్భంగా కోరుకుంటున్నానని ఎమ్మె ల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి, వైస్ చైర్మన్ ధానవేంద్ర, మాజీ కన్వీనర్ కురుబ గిరి మల్లప్ప, సదాశివ, బాలు, కురుబ రమేష్, సంజీవ, చిన్ని కృష్ణ, మాజీ సర్పంచ్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన పిల్లలు క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు

జిల్లా ఎస్పీ సత్వర స్పందనపై హర్షం వ్యక్తం చేసిన ప్రజలు, బాధితులు

పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తున్న డి.ఎస్.పి

రాయదుర్గం జూన్ 29 ప్రభాతవార్త

కూలీ పనుల నిమిత్తం బయటకు వెళ్ళిన తల్లిదండ్రులు తిరిగి వచ్చేసరికి ఇంట్లో పిల్లలు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన ఘటనపై జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యంత వేగంగా స్పందించింది. అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ ప్రత్యేక శ్రద్ధ, పర్యవేక్షణతో రాత్రికి రాత్రే గాలింపు చర్యలు చేపట్టి, తప్పిపోయిన ఇద్దరు బాలికలను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించడం అప్పగించారు. ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి ప్రత్యేక బృందాలు తప్పిపోయిన ఇద్దరు అమ్మాయిలను తన సొంత పిల్లలుగా భావించిన జిల్లా ఎస్పీతక్షణమే స్పందించి గాలింపు చర్యలను ముమ్మరం చేయాల్సిందిగా ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ సి.ఐ క్రాంతి కుమార్ జిల్లా వ్యాప్తంగా సుమారు 20 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి హై అలర్ట్ ప్రకటించారు. ప్రతి పోలీస్ టీమ్ తమ పరిధిలోని బస్ డిపోలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, దేవాలయాలు, సత్రాలు మరియు ప్రధాన కూడళ్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. జిల్లాలోని అన్ని బస్ డిపోల మేనేజర్లతో మాట్లాడి, తప్పిపోయిన బాలికల వివరాలను బస్ డ్రైవర్లు, కండక్టర్లకు చేరవేసి అలర్ట్ అలర్ట్ చేసి కర్ణాటక సరిహద్దు జిల్లా అయిన బళ్ళారి పోలీసులను సైతం అప్రమత్తం చేసి అక్కడ కూడా విస్తృత తనిఖీలు నిర్వహించారు. అలాగే పుట్టపర్తి జిల్లా పోలీస్ సిబ్బంది సైతం రాత్రంతా గాలింపు చర్యల్లో భాగస్వాములయ్యారు. గుంతకల్లు, బళ్ళారి రైల్వే పోలీసులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి, ప్రత్యేక బృందాల ద్వారా రైళ్లలో తనిఖీలు చేయించారు. మరోవైపు కళ్యాణ దుర్గం డి.ఎస్.పి రవిబాబు హుటాహుటిన టి. వీరాపురం గ్రామానికి చేరుకు ని, బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, ధైర్యం చెప్పారు. ఎస్పీ గారి ఆదేశాల మేంకు పోలీస్ యంత్రాంగం వాట్సాప్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియా వేదికల్లో బాలికల వివరాలను విస్తృతంగా ప్రచారం చేసింది. ఈ క్రమంలో, రా యదుర్గం రూరల్ సీఐ వెంకట రమణ గారు సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు చేపట్టారు. కాగా, రాయదుర్గం పట్టణంలోని మేధర వీధిలో తిరుగుతున్న బాలికల నుగమనించిన అగ్రహారం కిరణ్ అనే స్థానికుడు, వారికి రాత్రి తన ఇంట్లో ఆశ్రయం కల్పించారు. సోషల్ మీడియా లో వస్తున్న సమాచారం ఆధారంగా సదరు వ్యక్తి ఉదయం రాయదుర్గం రూరల్ సీఐ గారికి సమాచారం అందించగా.. పోలీసులు తక్షణమే అక్కడికి చేరుకుని పిల్లలను స్వాధీనం చేసుకున్నా రుక్షేమంగా ఉన్న పిల్లలను రప్పించి, వారి కన్నవారికి అప్పగిం చడంతో కూలీ పనులకు వెళ్లే ఆ తల్లిదండ్రులు కన్నీటి పర్యంత మవుతూ జిల్లా ఎస్పకి పోలీస్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల భద్రతపై.. జిల్లా ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ, మాన వీయ కోణం ఈ ఘటన ద్వారా మరోసారి నిరూపితమైందని జిల్లా ప్రజలు పోలీస్ శాఖపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

పంటల మార్పిడి, సహజసిద్ధ వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంచాలి

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా , జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి

పంటల మార్పిడి, సహజసిద్ధ వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంచాలని, వేరుశనగ ప్రత్యామ్నాయ పంటల విత్తనాల పంపిణీ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు శ్రీ సత్యసాయి జిల్లాలో ఖరీఫ్2026 సాగు ప్రణాళికలు, ఎరువులువిత్తనాల లభ్యత, ఎల్ నినో ప్రభావంపై ముందస్తు సన్నద్ధతపై వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ సమర్పించిన సమగ్ర నివేదికలు, కార్యాచరణ ప్రణాళికలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఖరీఫ్ సాగుకు, ముఖ్యంగా ప్రాథమిక భూమి దుక్కుల తయారీ, సకాలంలో విత్తనాలు చల్లుకోవడానికి ఎంతో అనుకూలంగా ఉన్నాయన్నారు. 72,289 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాన్ని సిద్ధం చేయగా, ఇప్పటికే రైతు సేవ కేంద్రాల ద్వారా అర్హులైన 41,313 మంది రైతులు నమోదు చేసుకున్నారని తెలిపారు. వేరుశనగతో పాటు కంది, కొర్ర, రాగులు, మినుములు/పెసలు, పచ్చి రొట్ట విత్తనాలను రైతులకు సకాలంలో అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఒకవేళ వర్షాలు ఆలస్యమైతే ఎదుర్కోవడానికి వ్యవసాయ శాఖ పూర్తి సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులు తలెత్తితే తక్కువ కాలపరిమితి గల పంటలు, ఆరుతడి పంటల సాగు, సూక్ష్మ నీటి పారుదల (మైక్రో ఇరిగేషన్) పద్ధతులపై యూట్యూబ్ సామాజిక మాధ్యమాల ద్వారా రైతులకు వారంతపు సలహాలు అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ, డివిజన్, జిల్లా స్థాయిల్లో ఖీధరిత్రి మాత బచావో అభియా న్ఖీ లో భాగంగా పర్య వేక్షణ కమిటీలు తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎఒ నారాయణ నాయక్, పిడి డిఆర్ డిఏ నరస య్య, జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులు, జె.డి.ఎ, ఏ.డి.ఎలు, వివిధ డివిజన్ల వ్యవసాయ అధికారులు మరియు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

కదిరిలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తున్న డి.ఎస్.పి

రైతునుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జూన్ 29 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏరువాక పౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భ ంగా వ్యవసాయ శాఖ పరిశోధన స్థానంలో ఏరువాక పౌర్ణమి వేడు కల సందర్భంగా నాగలి కట్టిన పశువులను పూజించి వ్యవసాయ పనులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ప్రధాన శాస్త్రవేత్తతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికు ంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. ముందుగా ఏరు వక పౌర్ణమి శుభాకాం క్షలు రైతులకు తెలిపారు.

ఏరువాక పౌర్ణమి రైతు జీవితంలో వ్యవసాయ పనులను శ్రీకారం చుట్టి పవిత్రమైన పండుగ అన్నారు. వర్షాకా లం ప్రారం భానికి సంకేతంగా ఏరువక పౌర్ణమి రోజు భూమాత పశువులకు పూజించి వ్యవసాయ పనులకు ప్రారంభించడం ఆనవాయిదని తెలిపారు. రైతులు ప్రకృతిని గౌరవిస్తూ శాస్త్రీయ పద్ధతులను సాగు చేపట్టాలని సూచిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి సబ్సిడీ యంత్రాలు పంపిణీ చేసిన దాఖలా లు లేవన్నారు. కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలోని ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 సబ్సిడీ ఇతర వర్గాలకు చెం దిన రైతులకు 90 సబ్సి డీతో యంత్రాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 40 సబ్సిడీతో రైతులకు వేరుశన కాలం కూడా పంపిణీ చేస్తున్నామని రైతులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్దినం చేసుకోవాలని సూచించారు. ఆదర్శ రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా దుశ్వాలతో మెమొంటోలు అందజేసి సన్మానం చేశారు. కార్యక్ర మంలో వ్యవ సాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు టిడిపి నాయ కులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ ఐ ఆర్ 2026ను పక్కాగా చేపట్టాలి ..

ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించాలి

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, జూన్,29, ప్రభాతవార్త ప్రతినిధి

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్2026) ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిబంధనల ప్రకారం పూర్తి చేయాలనీ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ లు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మోర్య భరద్వాజ్తో కలిసి జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల ధృవీకరణ ఫారాలను పంపిణీ మరియు సేకరణ ప్రక్రియను పక్కాగా చేపట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ గారు పేర్కొన్నారు. వివిధ మాధ్యమాల్లో వచ్చే ప్రభుత్వ విభాగాలు, ప్రజా సమస్యలకు సంబంధించిన ప్రతికూల వార్తలపై అధికా రులు తక్షణమే స్పందించి, వాస్తవాలను క్రోడీకరించి ఉన్నతాధికారులకు, మీడి యాకు సరైన నివేది కలు అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమ స్య తీవ్రతను బట్టి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ కొండయ్య, ఎస్డిసి విజయ కుమా రి, జిల్లా స్థాయి అధికా రులు, ఆర్డీఓలు, తహసిల్దార్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పిల్లలకు పరిశుభ్రమైన వాతావరణం, పోషకాహారం అందించాలి

ఐసిడిఎస్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

ఐసిడిఎస్ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే.

అనంతపురం రూరల్, జూన్ 29 ప్రభాతవార్త :

అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు సంబంధించి తనక్యాంప్, కార్యాలయంలో ఐసీడీఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అంగన్వాడి సెంటర్ పనివేళలు, సిబ్బంది సమయపాలన, పిల్లల హాజరు శాతం కచ్చితంగా ఉం డాలని ఎమ్మెల్యే సూచించారు. పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అంది ంచే ఆహారం క్రమం తప్పకుండా ఇస్తున్నారా, స్టాక్ రిజిస్టర్ వంటివి ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెను అమలు కావాల న్నారు. గుడ్లపరిమాణం, కాలపరిమితి ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు. కిట్లు, ఇతర సామగ్రి, కేంద్రంలో మౌలిక సదుపాయాలువంటివి చూసుకో వాలన్నారు. భవనం సురక్షితంగా ఉందా, సరిపడా వెంటిలేషన్, ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్, కిచెన్ వంటి వాటిపై పర్యవే క్షణ ఉండాలన్నారు. వీటిన్నింటిని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉండాలన్నారు. గర్భిణులు, బాలింతలు,06సం వత్సరాలపిల్లలకు సేవలు పూర్తిగా అందుతున్నాయా పంపిణీ సక్రమంగా జరుగుతోందా, టీకాలు, బరువు, ఎత్తు నమోదు సక్రమం గా జరుగుతున్నాయా వంటి వాటిపై క్షేత్రస్థాయిలో పరి శీలనలు చేయాలన్నారు. లోపాలు ఉంటే వెంటనే గుర్తిం చి సరిదిద్దాలన్నారు. నాణ్యతతో పాటు అన్నింటిపై అధికారులు క్రమం తప్పకుండా ఫీల్డ్ ఇన్స్పెక్షన్లు నిర్వహించి నివేదిక సమర్పించాలని ఎమ్మె ల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశం చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రూరల్ సి డి పి ఓలు లలితమ్మ, ఉమా శంకరమ్మ, అర్బన్ రూరల్ సూపర్వైజర్స్ హేమలత, హేమ, విజయ లక్ష్మి, జ్యోతి, లావణ్య, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనంత చేసిన అభివృద్ధి జిల్లా ప్రజలందరికీ తెలుసు

- సభ్య సమాజం తల దించుకునేలా జెసి ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలు - గాలి మాటలు చెప్పే వారిని నమ్మి నవ్వుల పాలు కావద్దు - మాజీ మేయర్ మహ్మద్ వసీం

మాట్లాడుతున్న మాజీ మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం సిటీ, జూన్ 29 ప్రభాతవార్త

జిల్లాలో ఎంపిగా ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డి సుదీర్ఘ రాజకీయ జీవితంలో చేసిన అభివృద్ధి పనులు జిల్లాప్రజలందరికీ తెలుసునని మాజీ మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో అనంత కుటుంబానికి 50 ఏళ్ల రాజకీయ నేపథ్యం ఉందని నాటి నుంచి ప్రతి ఎన్నికల్లోనూ వారి కుటుంబం ఎన్నికల్లో పోటీ చేస్తూనే ఉందని జిల్లా ప్రజలంతా వారిని ఆదరిస్తున్నారన్నారు. అలాంటి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జెసిప్రభాకర్‌రెడ్డి అసభ్య పదజాలంతో దూషించడం సిగ్గు చేటు అన్నారు. మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి, సభ్య సమాజం తల దించుకునేలా మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపి తలారి రంగయ్య, న్యాయ వాదులపై వ్యాఖ్యలు చేశారని మండి పడ్డారు. జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రజా స్వామ్యంలో ఉన్నానన్నది మర్చి పోయారని, తాడిపత్రిలో అలాంటి బాష చెల్లుంతుం దేమోకానీ అనంతపురంలో చెల్లదని గుర్తించుకోవాలన్నారు. తనను మైనార్టీలకు అవకాశం కల్పించాలన్న లక్ష్యంతో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మేయ ర్గా నియమించారన్నారు. తమ కుటుంబానికి కూడా రాజకీయ చరిత్ర ఉందన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ గొడుగు పట్టే నాయకుడు మీ మెప్పు కోసం చెప్పిన గాలి మాటలు విని తనపై విమర్శలు చేశావని, గాలి మాటలు చెప్పే వారి మాటలు నమ్మి నవ్వుల పాలు కావద్దని సూచించారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ.. మూడు తరాల రాజకీయ అనుభవం ఉన్న జెసి కుటుంబం ఎంతో హుం దాగా ఉండాలని కానీ జెసి ప్రభాకర్‌రెడ్డి మాటలతో ఆ కుటుంబం పరువు తీసున్నారని విమర్శించారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మా ట్లాడుతూ.. జెసి ప్రభాకర్‌రెడ్డి మరో కెఎ పాల్‌గా తయారవుతున్నారని విమర్శించారు. జెసి ప్రభాకర్‌రెడ్డిని ప్రజలే చీ కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ కార్పోరేటర్లు కమల్ భూష ణ్, శ్రీనివాసులు, ఇషాక్, నాయకులు కుళ్లాయి స్వామి, కాకర్ల శీన, అబ్బాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జులై 01న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అనంతపురం జిల్లా పర్యటన

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్ ,జిల్లా ఎస్పీ జగదీష్ తదితర అధికారులు

(మొదటి పేజీ తరువాయి) రాష్ట్ర ఐ.ఎస్.డబ్ల్యు ఎస్పీ ఆరిఫ్, తదితరులు అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. హెలిప్యాడ్, స్నాతకోత్సవ కార్యక్రమం వేదిక, మరియు చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, పార్కింగ్ స్థలాలు వద్ద బందోబస్తు మరియు భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయంలో 5 హెలిప్యాడ్ లను ఏర్పాటు చేస్తుండగా, హెలిప్యాడ్ ల చుట్టూ వాటరింగ్ చేయాలని చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్ లో వివిఐపీలు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేపట్టాలని, సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను వ్యక్తిగతంగా పరిశీలన చేయాలని, అన్ని ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బంది, లోటుపాట్లు లేకుండా ద్వారా రాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెలిప్యాడ్, కార్యక్రమ వేదిక, తదితర ప్రాంతాలో ఏఎస్ఎల్(అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యల్కపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రపతి గారు పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. జూలై 1న చారిత్రాత్మక వేడుక - 1,268 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం......ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతపురము తన విద్యా ప్రస్థానంలో మరో చారిత్రాత్మక ఘట్టానికి సాక్ష్యంగా తొలి స్నాతకోత్సవాన్ని 2026 జూలై 1న నిర్వహించనుంది. ఈ వేడుకకు భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవ ప్రసంగాన్ని చేయనున్నారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ కులాధిపతి డా. శంకర్ ఆచార్య అధ్యక్షత వహించనుండగా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి శ్రీ నారా లోకేశ్ విశిష్ట అతిథులుగా పాల్గొననున్నారు. ఈ తొలి స్నాతకోత్సవంలో 2020 నుండి 2026 వరకు వివిధ విద్యా సంవత్సరాలకు చెందిన 1,268 మంది విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేయనున్నారు. వీరిలో 480 మంది స్నాతక, 788 మంది స్నాత కోత్తర విద్యార్థులు ఉండగా, వీరు దేశంలోని 23 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే 11 రాష్ట్రాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థుల కు 56 విశ్వవిద్యాలయ స్వర్ణ పతకాలు, 8 దాతృత్వ స్వర్ణ పతకాలు ప్రదానం చేయనున్నారు. 2018లో స్థాపితమై, 2019లో పార్లమెంట్ చట్టం ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయ హోదా పొందిన ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం అతి తక్కువ కాలంలోనే దేశంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఎదిగింది. ప్రారంభంలో వంద మందికంటే తక్కువ మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం 9 స్నాతక, 18 స్నాతకోత్తర, 6 పీహెచ్.డి., 15 డిప్లొమా కార్యక్రమాలు అమలులో ఉండగా, దేశంలోని 26 రాష్ట్రాలకు చెందిన 1,470 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. బుక్కరాయసముద్రం మండలం జంతలూరు శాశ్వత ప్రాంగణంలో ఆధునిక విద్యా భవనాలు, స్మార్ట్ తరగతి గదులు, అత్యాధునిక ప్రయోగశాలలు, విద్యార్థి వసతి గృహాలు, డిజిటల్ గ్రంథాలయం, నెక్స్ట్ జెన్ డేటా సెంటర్, మీడియా స్టూడియో వంటి సౌకర్యాలను విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసింది. జాతీయ విద్యా విధానం–2020కు అనుగుణంగా వినూత్న విద్యా సంస్కరణలను అమలు చేస్తూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నూతన విద్యా కార్యక్రమాలను ప్రవేశపెట్టి, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, జాతీయ స్థాయి భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇస్తోంది. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఎస్. ఎ. కోరి మాట్లాడుతూ, తొలి స్నాతకోత్సవం విశ్వవిద్యాలయ చరిత్రలో చిరస్మరణీయ మైలురాయిగా నిలుస్తుందని, నాణ్యమైన ఉన్నత విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, సమగ్రాభివృద్ధి ద్వారా దేశ నిర్మాణానికి తోడ్పడే విద్యార్థులను తీర్చిదిద్దడమే విశ్వవిద్యాలయ లక్ష్యమని పేర్కొన్నారు.

అంకిత భావంతో విధులు నిర్వర్తించండి - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

పదోన్నతులు పొందిన ఉద్యోగులతో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జూన్ 29 ప్రభాతవార్త

అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న ఐదు మంది సీనియర్ అసిస్టెంట్లకు ఏఓలుగాను, 16మంది జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులకు సీనియర్ అసిస్టెంట్లుగాను పదోన్నతులు కల్పిస్తూ సోమవారం ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమానికి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదోన్నతులు పొందిన ఉద్యోగులు బాధ్యత యుతంగా పని చేయాలని సూచించారు. అదే విధంగా ఇటీవల పదవీ విరమణ పొందిన సీనియర్ ఎంపిడిఓలు రఘునాదగుప్తా, లక్ష్మినరసింహ, రెడ్డప్పలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా నిర్వహించారు. సుదీర్ఘ కాలం మీరందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. శేష జీవితం ఆనందంగా ఆరోగ్యంగా గడపాలని ఆమె ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పి సిఇఓ విజయలక్ష్మి, డిప్యూటీ సిఇఓ మల్లికార్జున, జిఎస్‌డబ్ల్యూఎస్ నోడల్ అధికారి నాసరా రెడ్డి, జడ్పి ఏఓలు విజయభాస్కర్‌రెడ్డి, లెక్కల శ్రీనివాసులు, లియాజ్, నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.